www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487
# క్విక్ టుడే
QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.
వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | సంపుటి : 1 సంచిక : 181 | శనివారం, మార్చి 23 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో
# కింగ్‌పిన్ కేజ్రీవాల్

- ఇది ఓ వందకోట్ల వ్యవహారం మాత్రమే కాదు
- ఇందులో 600కోట్ల వరకు చేతులు మారాయి
- ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే
- కవితతో నేరుగా మాట్లాడినట్టు ఇడి అధికారుల వెల్లడి
- కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టిన ఇడి



**న్యూఢిల్లీ(క్విక్ టుడే):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వంద కోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంట ల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్టు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాల ను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తు లకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టు కు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగిం చిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండ్ చేశార ని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నా యని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు.

మిగతా 3లో...

## భూటాన్ చేరుకున్న
# ప్రధాని మోడీ

- రెండు రోజుల పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ వెళ్లారు. గురువారమే పీఎం మోదీ భూటాన్ వెళ్లాల్సి ఉండగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది. పారో విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోదీకి భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే స్వాగతం పలికారు. భారత్-భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో తాను ఈ పర్యటనకు వెళ్తున్నట్లు మోదీ ఎక్స్ లో ట్వీట్ చేశారు. భూటాన్ రాజు మెజెస్టి, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గేతో చర్చల కోసం ఎదురుచూస్తున్నట్లు ట్వీట్ లో పేర్కొన్నారు. భారత్‌లో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

మిగతా 3లో...

## ఎన్నికల నేపథ్యంలో
# ఎంట్రెన్స్ పరీక్షల్లో మార్పులు

- మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు
- మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు
- జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష



**హైదరాబాద్,మార్చి22(క్విక్ టుడే):** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ ఎంసెట్ పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించనున్నారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.

## సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు
# ఎదురుదెబ్బ

- బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన



**న్యూఢిల్లీ,మార్చి22(క్విక్ టుడే):** సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహించింది. రాజ్యాంగ ఉల్లంఘనల కు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

మిగతా 3లో...

## దేశసేవకే నా జీవితం
# అంకితం

- కోర్టుకు వెళుతూ కేజ్రీవాల్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో దిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజ్రీవాల్‌పై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని పిటిషనర్ కోరారు. కేజ్రీవాల్ ఓ వ్యక్తి కాదు.. సిద్ధాంతమని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పేర్కొన్నారు. ఆప్ శ్రేణులు ఆయన వెంటే ఉన్నాయని చెప్పారు.

మిగతా 3లో...

## కేజ్రీవాల్ అరెస్ట్
# చరిత్రలో చీకటిరోజు

- విపక్షాలను లేకుండా చేయాలనే కుట్ర
- మాజీ సిఎం కెసిఆర్ విమర్శలు



**హైదరాబాద్,మార్చి22(క్విక్ టుడే):** దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితమని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. ఆయన అరెస్టు..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుగా అభివర్ణిం చారు. ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో భాజపా పనిచేస్తోందని విమర్శించారు. హేమంత్ సోరెన్, కవిత అరెస్టులు ఇందుకు నిదర్శనమన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్యలను భారాస తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. అక్రమ కేసులను వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

మిగతా 3లో...

## మరో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థుల
# ఖరారు

- మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి
- నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్




**హైదరాబాద్,మార్చి22(క్విక్ టుడే):** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు

మిగతా 3లో...

## మల్కాజిగిరి గడ్డపై

# గులాబీ జెండా ఎగురేద్దాం

- మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి
- పార్లమెంట్ ఎన్నికపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం
- కేసీఆర్ పాలనలో దేశంలోనే తెలంగాణ నంబర్‌వన్
- 100 రోజుల కాంగ్రెస్ పాలనలో నెరవేరని హామీలు



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్వర్యంలో నిర్మహించిన బీ.ఆర్.ఎస్.పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్ది రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మలారెడ్డి పాల్గొని పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి గడ్డపై





గులాబి జెండా ఎగిరేసే విధంగా కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపిన ఘనత కేసిఆర్ దీ. అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యం అయింది. మల్కాజ్గిరి పార్లమెంటులోని ఏడు శాసనసభ నియోజకవర్గాలలో మొత్తం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల మేయర్లు, నాయకులు ఉన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ ను అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిపి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత మేయర్,పాలకవర్గానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీ.ఆర్.ఎస్ పార్టీ బలంగా ఉంది. ప్రత్యర్థులకు కనీసం క్యాడర్ లేదు, నాయకుడు లేడు, బూత్ ఏజెంట్ కూడా లేడని ఎద్దేవా చేసారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికులు ఎవరికీ భయపడరు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి 100 రోజులైనా ప్రజలకు ఇచ్చిన హామీలలో నేరవేర్చించి శూన్యం. కూల్చడంలో నెంబర్ వన్ ప్రభుత్వం కాంగ్రెస్ అని అందుకే గెలిచిన వెంటనే పేదల ఇండ్లపై బుల్డోజర్స్ ఎక్కుపెట్టిన ఘనత వారికే దక్కిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గం అయినటువంటి మల్కాజ్ గిరి పార్లమెంట్ కు బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.


**ప్రజాసేవ చేయడంలో ముందుంట : రాగిడి లక్ష్మారెడ్డి**

బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నా రాజకీయ జీవితంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని నా సేవా దృక్పదం, నిబద్దతను చూసి బీ.ఆర్.ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నాకు ఎం.పి అభ్యర్థిగా అవకాశం కల్పించారని. నేను ప్రజలకు సేవ చేయడానికే ముందుకు వచ్చానని..మల్కాజ్ గిరి ఎంపీగా భారీ మెజారిటీతో నన్ను గెలిపిస్తే నియోజకవర్గంతో పాటు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండని అభ్యర్థులకు ఓటు వేయవద్దని, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి కొట్లాట పెట్టే పార్టీలను అదరించవద్దు. ఢిల్లీ పార్టీలను వదిలి..తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ కు అండగా నిలవాలని, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడానికి పార్టీ శ్రేణులు ఒక్కటిగా కృషి చేయలని పిలుపిచ్చారు.

**బీఆర్ ఎస్ హయాంలో బ్రహ్మండమైన అభివృద్ధి : మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కేసిఆర్,కేటిఅర్, మాజీమంత్రి మల్లారెడ్డి నాయకత్వంలో తెలంగాణను బ్రహ్మండంగా అభివృద్ధి చేసుకున్నమన్నారు. గత పది సంవత్సరాల బిఅర్ఎస్ పరిపాలనలో ప్రజలు ఎలాంటి సమస్యలు లేకుండా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తన చారిటీ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు అనేక సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కాబట్టి ఇలాంటి నాయకున్ని ఎన్నుకుంటే ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అండగా ఉండి...మల్కాజ్ గిరి ఎంపీగా గెలిపిస్తే మన సమస్యలను ఢిల్లీ వరకు తీసుకుపోయి కొట్లాడుతారన్నారు.రానున్న మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారీ మెజారిటీతో ఓటు వేసి గెలిపించి, కేసిఆర్ కేటీఆర్ కి గిఫ్ట్ గా ఇవ్వాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుబాష్ నాయక్,మద్ది యుగేందర్ రెడ్డి,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి,కో ఆప్షన్ ఇర్ఫాన్, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి,లేతాకుల రఘుపతి రెడ్డి,బండారి రవీందర్,బండి సతీష్ గౌడ్, చెరుకు పెంటయ్య, ఏనుగు మనోరంజన్ రెడ్డి,బండి శ్రీరాములు,జావీద్ ఖాన్, బీ.ఆర్.ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, మల్లం వెంకటేష్ గౌడ్,పింగళి జోగిరెడ్డి,శ్యామల నరసింహ,పులగుర్ల జంగారెడ్డి,మహిళలు,యువకులు , పార్టీ శ్రేణులు పెద్ద సంక్యలో పాల్గొన్నారు.



PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం రోజు ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. మనషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు.

# 23న జర్నలిస్టుల డిమాండ్స్ డే ను విజయవంతం చేయండి

**- నల్లగొండ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు)**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 22 (క్విక్ టుడే) :** ఈనెల 23న శనివారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్ దేను విజయవంతం చేయాలని టీ యుడబ్ల్యూజే (ఐ జె యూ )జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.

జర్నలిస్టుల సంక్షేమాన్ని మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో జర్నలిస్టులు ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలుపాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్

సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ధి చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజ్రీవాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్.

## భూటాన్ చేరుకున్న ప్రధాని మోడీ

ఎలక్షన్లకు ముందు భూటాన్ పర్యటనను ప్రధాని మోదీ తన చివరి విదేశీ పర్యటనగా భావిస్తున్నారు. ద్వైపాక్షిక అంశాలపై ముఖ్యంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల ప్రజల ప్రయోజనం కోసం అనుకూలమైన భాగస్వామ్యాన్ని అందించడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యం అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

## సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ

కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

# పంటల ప్రణాళికపై దృష్టిపెట్టాలి

## పరిశోధన సంచాలకులు డాక్టర్ పి రఘురామిరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మార్చి 22 (క్విక్ టుడే) :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణ తెలంగాణ 2024-25 మండల పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పరిశోధన సంచాలకులు డా. పి.రఘురామిరెడ్డిమా ట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు పంటల ప్రణాళిక, తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపైన అనుకూలంగా దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డా. పి. లీలారాణి, వాతావరణ విభాగము పై డాక్టర్. పి.లీలారాణి మాట్లాడుతూ.. జిల్లాల వారిగా ఆపత్కాల పంటల ప్రణాళికలను మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సూచించటంజరిగింది. అదే విధంగా ఆపత్కాల పరిస్థితులలో వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను





వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. వి. సుధారాణి వాటర్ ఫర్ పీస్ వీడియోని ఆవిష్కరించారు. తదుపరి డా. కె. అవిలో కుమార్, డైరెక్టర్ ( నేటి సాంకేతిక పరిజ్ఞానం) వారు వ్యవసాయంలో వీటిని వివరించారు. ప్రాముఖ్యతను, నీటి సంరక్షణ అవసరాన్ని కార్యక్రమంలో ఈ క్రమంలో పాల్గొంటున్న రైతులు, శాస్త్రవేత్తలు, రెండు రోజులుగా వ్యవసాయ అధికారులను పదకొండు గ్రూపులుగా విభజించి దక్షిణ తెలంగాణ మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అంశాల వారిగా కాలంలో పరిశోధన విస్తరణ రాబోయే సంవత్సర కాలంలో పరిశోధన గురించి విభాగాలలో పొందు పరచాలని సూచించారు.

# నాగార్జునసాగర్ గేట్లు ఎత్తి రైతులకు నీళ్లు ఇవ్వండి

## మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి

**నల్గొండ జిల్లా ప్రతినిధి, మార్చి 22 (క్విక్ టుడే) :** కాంగ్రెస్ పార్టీ చేతగానితనం వల్ల రైతులు రోడ్డు మీద పడ్డారని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నల్లగొండ జిల్లా అనుముల మండలం,కొట్టాల, చలమారెడ్డిగూడెం గ్రామాలలో ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో చేరికల కోసం గేట్లు ఎత్తడం కాదు, ముందు నాగార్జునసాగర్ గేట్లెత్తి రైతులకు నీళ్లు ఇవ్వండి అని సూచించారు. కాంగ్రెస్ 100 రోజుల పాలనలో అంతా క్షామం, కరువు అలుముకుంది అని విమర్శించారు.తెలంగాణ ను దోచుకొని ఢిల్లీకి ముడుపులు చెల్లిస్తున్నారు. సీఎం, మంత్రులు.. ఇలా రైతులు నీళ్లు లేక ఇబ్బందులు పడుతుంటే సీఎంగా కేసీఆర్ ఉంటే భూమి ఆకాశాన్ని ఒకటి చేసైనా సరే రైతులకు నీళ్లు అందించే వారు.. పంట పొలాలు ఎండిపోతా ఉంటే కేసీఆర్ హృదయం ద్రవించకపోతున్నది అని అన్నారు. ఏ ఒక్క మంత్రిగాని, ఎమ్మెల్యే గాని రైతులను కన్నెత్తి చూడటం లేదు అని విమర్శించారు. నాగార్జునసాగర్ కింద టైల్ ఎండ్ పదమే వినపడకుండా చివరి భూములకు నీళ్లు అందించిన ఘనత బి





ఆర్ ఎస్ ప్రభుత్వం దని . కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చుక్క నీటిని కూడా అందించలేదుఅన్నారు . మేజర్ల వద్ద పోలీసులను కాపలా పెట్టి పాలేరు జలాశయానికి నీళ్లు ఇచ్చారు, కానీ ఇక్కడ ఎండిపోతున్న పొలాలకు మాత్రం నీరు ఇవ్వలేదు.. ఒక్కతరి నిల్లిస్తే పంటలు గట్టిక్కేవి. ఒక్క సాగర్ ఆయకట్టు కిందనే రెండు లక్షల ఎకరాల్లో ఎక్కడికి అక్కడ పంటలు ఎండిపోయాయి... రైతులు కోట్ల రూపాయల నష్టపోయారు.. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. త్రీఫేస్ కరెంటు లేక మోటార్ కూడా కాలిపోతున్నాయి.

జిల్లా మంత్రులు మాత్రం కల్లు తాగిన కోతుల ఎగిరెగిరి పడుతున్నారు. రైతుల సమస్యలపై పట్టింపు లేదు. మిల్లర్లతో కుమ్మక్కై రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు అన్నారు. మంత్రులు.. గ్రామాల్లోకి వెళ్తే ఎక్కడ తరిమి కొడతారు అని మంత్రులు ప్రజల మధ్యకు వెళ్లట్లేదు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు నోముల భరత్ కుమార్ రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి ఓటమే సిపిఎం లక్ష్యం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 22 (క్విక్ టుడే) :**

కేంద్రం ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను, నాయకులను అరెస్టు చేసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు భాజపా ప్రయత్నిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శుక్రవారం దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కార్పొరేట్ సంస్థలపై ఐటి, ఈడి, సిబిఐ దాడులు చేయడంతో ఎలక్ట్రోల్ బాండ్స్ కొన్ని భాజపాకు వేల కోట్లరూపాయలుఅందజేశారని, వాటి వివరాలను దాయడంతో సుప్రీంకోర్టుకు సిపిఎంపోయిందని, ఆ వివరాలనుబహిరంగపరచాలని మా పార్టీ డిమాండ్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. తీరా ఎన్నికల ముందే సీఏఏ చట్టాన్ని ముందుకు తెచ్చి బిజెపి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు వివిధ రాష్ట్రాలలో అధికారంలో ఉన్న దగ్గర గవర్నర్ల వ్యవస్థను ప్రయోగించి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన బిల్లులను ఆమోదించడం లేదని అన్నారు. భాజపా తిరిగే అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం, నిఘా సంస్థలు మరింత నిర్వీర్యమవుతాయని చెప్పారు. తెలంగాణలో రజాకార్ సినిమా పేరుతో హిందూ, ముస్లింల మధ్య గొడవ సృష్టించడానికి బిజెపి ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో భువనగిరి స్థానం నుండి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు.భువనగిరి సిపిఎం అభ్యర్థిగా మహమ్మద్ జహంగీర్ ను ప్రకటించినట్లు తెలిపారు. భువనగిరి నుండి మా అభ్యర్థి జహంగీర్ ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. సిపిఎం, సిపిఐ కు భిన్న అభిప్రాయాలు లేవని పరస్పర సహకారంతోనే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఓటమి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కాంగ్రెస్ తో సర్దుబాటు ఉంటే మంచిదని సిపిఎం భావిస్తుందని తెలిపారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ తో సర్దుబాటు చేసుకోవడం ద్వారా బిజెపిని నిలువరించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ గృహాలలో పేదలు





వేసుకున్న గుడిసెలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు ఇచ్చి ఐదు లక్షలతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రధాని ఆవాస్ యోజన పథకం కింద మరో 10 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తమకు ఇల్లు, ఇంటి స్థలం వస్తుంది అని ఆశతో పేదలు కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వేసి గెలిపించుకున్నారని వారి ఆశలు వమ్ము చేయవద్దని అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణ భవిష్యత్తుపై మనుగడపై పునరు నిర్మాణం పై మరమ్మత్తుల కోసం రాష్ట్రస్థాయిలో నిపుణుల కమిటీ వేయాలని కోరారు. నిపుణుల కమిటీ తో పాటు మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రజలకు అనేక అనుమానాలు సందేహాలు ఉన్నాయని ప్రాజెక్టు డిజైనింగ్ లోపాలు నిర్మాణంలో అవినీతి బిల్లుల చెల్లింపులు అక్రమాలు తదితరు అంశాలను వెలికి తీసేందుకు న్యాయవిచారణ కమిటీ వేయాలని జూలకంటి డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబిలో వేసిన వరి పంట చాలావరకు కోతలు మొదలైనప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన మధ్య దళారిలకు అమ్ముకుంటున్నారని, తగిన ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రావడం లేదన్నారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన బోనస్ కూడా ఈ సీజన్ నుండే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వేసిన పంటలు సగానికి పైగా ఎండిపోతున్నాయని సాగునీరు అందక రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇంకా వేసవి ప్రారంభం కాకముందే అక్కడక్కడ మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని, మంచినీటి ఎద్దడి నివారణకు సాగర్ ఎడమ కాలువ, ఏఎంఆర్పి ద్వారా చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విషజ్వరాలు కొన్ని గ్రామాలలో వచ్చినాయని గుర్తు చేశారు ఆ గ్రామాలలో ప్రభుత్వం వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించి కావలసిన వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, సిహెచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## దేశసేవకే నా జీవితం అంకితం

అరెస్టు నేపథ్యంలో ఆయన శుక్రవారం దిల్లీలోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని మాట్లాడారు. అంతకుముందు ఆప్ నేతలు రోడెక్కారు. భాజపా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలు చేపట్టిన మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. సీఎం కుటుంబసభ్యులను గృహ నిర్బంధంలో ఉంచినట్లు దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు.

## మరో ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విబేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు..

## కేజ్రీవాల్ అరెస్ట్ చరిత్రలో చీకటిరోజు

### మాజీ సిఎం కెసిఆర్ విమర్శలు

**హైదరాబాద్,మార్చి22:** దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితమని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. ఆయన అరెస్టు..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుగా అభివర్ణిం చారు. ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో భాజపా పనిచేస్తోందని విమర్శించారు. హేమంత్ సోరెన్, కవిత అరెస్టులు ఇందుకు నిదర్శనమన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్యలను భారాస తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. అక్రమ కేసులను వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాగిడి లక్ష్మారెడ్డి బంగారం..

## మల్లారెడ్డి కంటే మంచోడు..




**మేడ్చల్ మల్కాజ్‌గిరి :** మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బంగారం లాంటి మనిషి.. ఆయన మల్లారెడ్డి కంటే మంచోడు అని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రశంసి ంచారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సభలో మ ల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ నియోజ కవర్గం పరిధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందరూ మనోళ్లే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల చైర్మన్లు కూడా మనోళ్లే. అలా పని చేసి.. అన్నింటినీ సాధించుకున్నాం. బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కార్యకర్తలు ఉన్నారు. ఒక్క పిలుపునిస్తే వేల సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదు. రాగిడి లక్ష్మారెడ్డి బంగారం.. మల్లారెడ్డి కంటే మంచోడు. నా కంటే ఎక్కువ సేవ చేసిండు. ఎంతో మంది పేదలను ఆదుకున్నాడు. ఆపరేషన్లు చేయించాడు. రాగిడి లాంటి నాయకుడు మనకు ఎక్కడా దొరకడు. మనకు ఇంత మంచి ఎంపీ అభ్యర్థి దొరకడం మనందరి అదృష్టం. మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గంలో ఏడుగురు ఎమ్మెల్యేలు మన దగ్గర్నే ఉన్నారు. 200 మందికి పైగా కార్పొరేటర్లు కూడా బీఆర్ఎస్సే. ఇతర పార్టీలకు కేడర్ లేదు.. నాయకులు లేరు. పోలింగ్ బూత్‌ల్లో కూర్చొనేందుకు కూడా నాయకుల్లేరు. కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయిన నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు అని మల్లారెడ్డి పేర్కొన్నారు.

# రెవెన్యూ అధికారుల వేధింపులకు రైతు ఆత్మహత్య



**జనగామ :** జనగామ జిల్లాలో రెవెన్యూ అధికారుల వేధింపులకు ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన బచ్చన్నపేట మండ లం పడమటి కేశవాపురం గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. పడమటి కేశావ పురం గ్రామానికి చెందిన రైతు రఘుపతి తన ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రిజిస్ట్రేషన్ కోసం సీనియర్ అసిస్టెంట్ సుమన్, సర్వేయర్ రవీందర్ కలిసి రూ. 4 లక్షలు వసూళ్లు చేశారు. రైతు రఘుపతి నుంచి రూ. 4 లక్షలు తీసుకొని రెండేండ్లు గడుస్తున్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయలేదు. అప్పుగా డబ్బులు తెచ్చానని, తిరిగి ఇవ్వాలని బాధిత రైతు అధికారులను పలుమార్లు వేడుకున్నాడు. ఇద్దరు అధికారులు డబ్బులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రైతు రఘుపతి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు కుటుంబ సభ్యులు డెడ్‌బాడీతో బచ్చన్నపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.

# టీడీపీ నాయకుల తప్పుడు ఆరోపణలపై సీఈవోకు

## వైసీపీ నాయకుల ఫిర్యాదు



**అమరావతి :** విశాఖ పోర్టులో భారీ ఎత్తున లభ్యమైన డ్రగ్స్ వెనుకాల వైసీపీ పెద్దల హస్తం ఉందని టీడీపీ చేస్తున్న ఆరోపణలపై వైసీపీ నాయకులు శుక్రవారం ఏపీ ఎన్నికల సం ఘానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఈవో ముఖేష్‌కుమార్‌మీనాను వైసీపీ నాయకులు పేర్నినాని , లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పేర్నినాని మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి ఆదారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేసే వారిపై ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. ఎన్నికల్లో వైసీపీని దెబ్బతీసేలా టీడీపీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్‌కు విదేశాల్లో ఉన్న కొందరితో సత్సంబంధాలు ఉన్నాయని వారే అక్కడి నుంచి డ్రగ్స్ తెప్పించారని ఫిర్యాదు చేశారు.డ్రగ్స్ స్వాధీనంపై లోతుగా విచారణ జరపాలని కోరారు. రాజకీయాల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారిపోతాడని విమర్శించారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చెక్కుల పంపిణీ చేసి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని ఆరోపించారు.

# ఆల్‌టైం గరిష్టానికి ఫారెక్స్ నిల్వల కిట్టి..

## మార్చి 15తో ముగిసిన వారంలో 6.396 బిలియన్ డాలర్లు వృద్ధి..!



**న్యూఢిల్లీ:**ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 6.396 బిలియన్ డాలర్లు వృద్ధి చెంది 642.492 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అంతకు ముందు వారం 10.47 బిలియన్ డాలర్ల వృద్ధితో 636.095 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. 2021 అక్టోబర్‌లో ఫారెక్స్ నిల్వలు 645 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్ట స్థాయిని తాకాయి. 2021 అక్టోబర్ తర్వాత డాలర్‌పై రూపాయి మారకం విలువ, అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తల ప్రభావంతో తగ్గిన ఫారెక్స్ నిల్వలు.. తాజాగా క్రమంగా పుంజుకుంటున్నాయి.మార్చి 15తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వల్లో ప్రధానమైన ఫారిన్ కరెన్సీ నిల్వలు 6.034 బిలియన్ డాలర్లు పెరిగి,

568.386 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డాలర్ ఇండెక్స్‌లో యూరో, పౌండ్, యెన్‌ల విలువ వృద్ధి, క్షీణతల ప్రభావం ఫారిన్ అసెట్స్ నిల్వలపై పడుతుంది. బంగారం నిల్వలు 425 మిలియన్ డాలర్లు పెరిగి 51.14 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి.

స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్డీఆర్స్) సైతం 65 మిలియన్ డాలర్ల వృద్ధితో 18.276 బిలియన్ డాలర్లకు చేరాయి. ఐఎంఎఫ్‌లో భారత్ ఫారెక్స్ నిల్వలు 129 మిలియన్ డాలర్లు పెరిగి 4.689 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ తెలిపింది.

# నా జీవితం దేశానికి అంకితం..

# అరెస్ట్ తర్వాత కేజ్రీవాల్ తొలి రియాక్షన్

**న్యూఢిల్లీ :**తన జీవితం దేశానికి అంకితం అని అన్నారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ తర్వాత ఆయన తొలిసారి మాట్లాడారు. ఎక్క డ ఉన్నా దేశం కోసం పనిచేస్తుంటానని పేర్కొన్నారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ( అధికారులు కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయన్ని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఆ సమయంలో కేజ్రీవాల్ కోర్టు లోపలికి వెళ్తూ.. 'నా జీవితం దేశానికి అంకితం. లోపల ఉన్నా బయట ఉన్నా దేశం కోసం పనిచేస్తుంటా' అని పేర్కొన్నారు.ఆయనే కింగ్‌పిన్.. కేజ్రీ పాత్రను కోర్టుకు వివరించిన ఈడీమరోవైపు కేజ్రీవాల్‌ను ఈడీ పది రోజుల కస్టడీకి కోరింది. ఈ మేరకు మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై కోర్టుకు వివరించింది. 28 పేజీల రిమాండ్ రిపోర్ట్‌ను ఈడీ కోర్టు ముందు ఉంచింది. సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ఈడీ తరఫున వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్ అని, మద్యం పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని కోర్టుకు వివరించారు.'మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్. పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇందులో సౌత్ గ్రూప్‌నకు అనుకూలంగా వ్యవహరించారు. ఇది రూ.వంద కోట్ల స్కామ్ కాదు.. రూ.600 కోట్ల స్కామ్. ఇందులో కేజ్రీ వాల్‌కు రూ.300 కోట్లు అందాయి. పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టింది ఈ డబ్బే. రూ.45 కోట్లు హవాలా ద్వారా గోవాకు పంపారు. ఆప్, సౌత్ గ్రూప్‌ల మధ్య విజయ్‌నాయర్ వారధిగా ఉన్నాడు. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలూ సేకరించాం. మా దగ్గర అన్ని ఆధా రాలూ ఉన్నాయి' అని ఈడీ వివరించింది. ఈ కేసులో



విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను పది రో జులు కస్టడీకి కోరింది. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. న్యాయమూర్తి తీర్పుపై ఉత్కంఠ కొనసాగుతోంది.

# రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపర్చిన

# ఈడీ.. తీర్పుపై ఉత్కంఠ

**న్యూఢిల్లీ :**ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం రౌస్ అవెన్యూ కోర్టు హాజరుపరిచారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీని నిన్న ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ వైద్య పరీక్షల అనంతరం ఆప్ నేతను కోర్టులో ప్రవేశ పెట్టారు.ఈ మేరకు మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్ పాత్రపై ఈడీ కోర్టుకు వివరించింది. 28 పేజీల రిమాండ్ రిపోర్ట్‌ను ఈడీ కోర్టు ముందు ఉంచింది. సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ఈడీ తరఫున వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్ అని, మద్యం పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని కోర్టుకు వివరించారు.

'మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ కింగ్‌పిన్. పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఇందులో సౌత్ గ్రూప్‌నకు అనుకూలంగా వ్యవహరించారు. ఇది రూ.వంద కోట్ల స్కామ్ కాదు.. రూ.600 కోట్ల స్కామ్. ఇందులో కేజ్రీవాల్‌కు రూ.300 కోట్లు అందాయి. పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టింది ఈ డబ్బే. రూ.45 కోట్లు హవాలా ద్వారా గోవాకు పంపారు. ఆప్, సౌత్ గ్రూప్‌ల మధ్య విజయ్‌నాయర్ వారధిగా ఉన్నాడు. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలూ సేకరించాం. మా దగ్గర అన్ని ఆధారాలూ ఉన్నాయి' అని ఈడీ వివరించింది. ఈ కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను పది రోజులు కస్టడీకి కోరింది. ప్రస్తుతం వాదనలు కొనసాగుతున్నాయి. న్యాయమూర్తి తీర్పుపై ఉత్కంఠ కొనసాగుతోంది. విచారణ నేపథ్యంలో కోర్టు



వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేయూ పోలీస్ స్టేషన్‌లో సీఐపై పోక్సో కేసు నమోదు

**వరంగల్ :** కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఎస్ఐగా పని చేసి ప్రస్తుతం సీఐగా పొరుగు జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ అధికారి పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదైనట్లు అధికారక సమాచారం. 2022లో కేయూలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సదురు అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు తెలిసింది.

ఈ విషయంలో సదరు మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏఆర్‌కు అటాచ్ చేశారు. అనం తరం సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు, అటునుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన సదురు అధికారి ఇంకా మహిళతోనే సన్నిహిత సంబంధం కొనసాగిస్తున్నట్టు తెలిసింది.ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు ఇటీవల కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గురువారం సదరు అధికారిపై లైంగికదాడికి యత్నం,

ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై కేయూ సీఐని వివరణ కోరగా నిజమే అని చెప్పారు. కేయూ పీఎస్‌లో కేసు నమోదు అయిందని, కస్టడీలో ఉన్నాడని చెప్పారు. రహస్యంగా విచారణ చేస్తున్నట్లు తెలిసింది.



## మీరు కేజ్రీవాల్‌ను అరెస్టు చేయగలరు.. ఆయన ఆలోచనను కాదు: పంజాబ్ సీఎం భగవంత్ మాన్



**న్యూఢిల్లీ:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేయడాన్ని పంజాబ్ ముఖ్య మంత్రి భగవంత్ మాన్ ఖండించారు. 'మీరు కేజ్రీవాల్‌ను మాత్రమే అరెస్టు చేస్తారు. కానీ ఆయన ఆలోచనను బంధిస్తారు. కేజ్రీవాల్ ఒక వ్యక్తి కాదు.. ఆలోచనా విధానం. తామంతా ఆయన తోనే నిలబడతాం' అంటూ ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.కాగా, నోటీసులు ఇస్తామంటూ ఢీల్లీ ముఖ్యమంత్రి ఇంటికి వచ్చిన ఈడీ అధికారులు.. తర్వాత సోదాలు నిర్వహించారు. విచారణ కోసం ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి రావాల్సిందిగా కేజ్రీవాల్‌కు అధికారులు సూచించారు.

అందుకు ఆయన నిరాకరించారు. ఇంట్లోనే విచారించాలని కోరారు. కా సేపటి తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా ఆమ్‌ఆద్మీ పార్టీ నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది.

## నిర్మల్ జిల్లాలో విషాదం.. కుక్కల దాడిలో నాలుగేండ్ల బాలిక మృతి



**నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని తాటి గూడ గ్రామంలో విషాదం నెలకొం ది. వీధి కుక్కల దాడిలో గాయ పడిన ఓ నాలుగేండ్ల చిన్నారి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పో యింది.వివరాల్లోకి వెళ్తే.. తాటిగూ డ గ్రామానికి చెందిన అమర్ సింగ్, సరిత దంపతులకు కూతురు భూక్యా శాన్వి(4) ఉంది. అయితే మార్చి 2వ తేదీన ఇంటి ముందు ఆడుకుంటున్న శాన్విపై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో ఆ పాపకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ప్రాణాలు కోల్పోయింది శాన్వి. దీంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కుక్కలను తరిమేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు అమర్ సింగ్ మొర పెట్టుకున్నాడు. పెంబి మండల పరిధిలోని పలు గ్రామాల్లో కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోయాయని స్థానికులు పేర్కొన్నారు. దీంతో పిల్లలు, వృద్ధుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

# వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసులో ట్విస్ట్..

## అందులో ఉన్నవి డ్రగ్స్ కాదంటున్న సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు

**వైజాగ్ :** వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసు కీలక మలుపు తిరిగింది. కంటైనర్‌లో ఉన్న స్టాక్ డ్రగ్స్ కాదని సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం తెలుపుతోంది. రొయ్యల మేత కోసం బ్రెజిల్‌లో ఈస్ట్ కొనుగోలు చేశామని.. కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ లేవని స్పష్టం చేసింది. కంటైనర్‌లో డ్రగ్స్ లేవని నిరూపిస్తామని స్పష్టం చేసింది. సీబీఐ విచారణకు పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. అయితే, ఇప్పటికే పలు దఫాలుగా డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు చేసిన సీబీఐ అధికారులు.. మరోసారి పరీక్షలు చేయనున్నారు. మెజిస్ట్రేట్ ఎదుట 140 శాంపిల్స్‌ను పరీక్షించనున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. కంటైనర్‌లో ఉన్నవి డ్రగ్స్ అని నిర్ధారణ అయితే వీరభద్రరావు, కోటయ్య చౌదరిని సీబీఐ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది.కాగా, వైజాగ్ సీపోర్టులో డ్రగ్స్ బయటపడ్డ కేసులో సీబీఐ అధికారుల విధి నిర్వహణకు లోకల్ అధికారులు ఆటంకం కలిగించారని జరుగుతున్న ప్రచారంపై వైజాగ్ సీపీ రవిశంకర్ స్పందించారు. దర్యాప్తును ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారన్నది అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును పూర్తిగా సీబీఐ దర్యాప్తు చేస్తుందని తెలిపారు. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ సోదాలు నిర్వహించిందని వైజాగ్ సీపీ వెల్లడించారు. సీబీఐ అధికారుల వినతితోనే లోకల్ అధికారులు అక్కడికి వెళ్లారని తెలిపారు. నార్కోటిక్స్‌పై విశాఖ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. వేల ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేశామని తెలిపారు. విద్యాసంస్థల్లో తరచూ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.




నిందితులను ఎప్పటికప్పుడు అరెస్టు చేస్తున్నామని చెప్పారు.

# టికెట్లు అమ్ముకోవడంలో లాలూ నిష్ణాతుడు..

## కిడ్నీ తీసుకుని కూతురికి టికెట్ ఇచ్చాడు: సామ్రాట్ చౌదరి

**పాట్నా:** బీహార్ బీజేపీ నేత, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ టిక్కెట్లు అమ్ముకోవడంలో నిష్ణాతుడైన రాజకీయ నాయకుడని ఆరోపించారు. తన సొంత కూతురిని కూడా వదల్లేదని విమర్శించారు. ముందుగా ఆమె నుంచి కిడ్నీ తీసుకున్న లాలూ ఆ తర్వాత పార్టీ టికెట్ ఇచ్చాడని సామ్రాట్ చౌదరి అన్నారు. అయితే ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. సామ్రాట్ చౌదరి వ్యాఖ్యలను ఆర్జేడీ ఖండించింది. ఇలాంటి వ్యాఖ్యల ద్వారా కుష్వాహ్ వర్గాన్ని ఆయన అవమానిస్తున్నారని విమర్శించింది.కాగా, లాలూ కుమార్తె రోహిణి ఆచార్య తన కుటుంబంతో కలిసి సింగపూర్‌లో నివసిస్తున్నది. 2022 డిసెంబర్‌లో తండ్రికి కిడ్నీ దానం చేసింది. సింగపూర్‌లోని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగింది. రోహిణి చాలా ఏళ్లుగా బీహార్‌కు దూరంగా ఉంది. అయితే ఇటీవల తల్లి రబ్రీ దేవి, తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, సోదరులు తేజ్ ప్రతాప్, తేజస్వీతో కలిసి ఆమె కనిపించింది.మరోవైపు పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ప్రతిపక్షాల జన్ విశ్వాస్ ర్యాలీలో రోహిణి పాల్గొన్నది.

ఇండియా బ్లాక్ నాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో రోహిణి పోటీ చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వెల్లువెత్తాయి. బీహార్‌లోని సరన్ సీటును ఆమెకు కేటాయించినట్లు తెలుస్తున్నది.



# తెలంగాణలో ఎంట్రన్స్ ఎగ్జామ్స్ తేదీల్లో మార్పు..

## షెడ్యూల్ కంటే ముందుగానే ఎంసెట్ పరీక్ష

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ (ఎంసెట్) పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.

అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది.ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది.

మే 9, 10, 11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహి ంచనున్నారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.



# రెండు శాతం తగ్గిన బంగారం ధరలు..

## అయినా రూ.66 వేల పైనే..!

**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ మార్కెట్లలో బలహీనతలతో శుక్రవారం దేశీయ బులియన్ మార్కెట్‌లో పది గ్రాముల బంగారం (24 క్యారట్స్) ధర రూ.875 తగ్గి రూ.66,575 వద్ద స్థిర పడిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ తెలిపింది. గురువారం దేశ రాజధానిలో తులం బంగారం ధర రూ.67,450 వద్ద స్థిర పడిన సంగతి తెలిసిందే. మరోవైపు గురువారంతో పోలిస్తే కిలో వెండి ధర రూ.77,750 నుంచి రూ.760 తగ్గి రూ.76,990 వద్ద ముగిసింది. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం స్పాట్ గోల్డ్ (24 క్యారట్స్) ధర రూ.875




తగ్గి రూ.66,575 వద్ద ముగిసిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్ట్ దిలీప్ కుమార్ చెప్పారు. గ్లోబల్ మార్కెట్లలో కామెక్స్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర 35 డాలర్లు క్షీణించి 2167 డాలర్ల వద్ద ముగిసింది.బ్లింక్ ఎక్స్, జేఎం ఫైనాన్షియల్ (కమోడిటీ అండ్ కరెన్సీ) రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ మెర్ స్పందిస్తూ.. స్విస్ నేషనల్ బ్యాంకు వడ్డీరేట్లు తగ్గించడంతో డాలర్ ఇండెక్స్ తిరిగి పుంజుకున్నది. ఫలితంగా ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో గురువారం ధరతో పోలిస్తే దాదాపు రెండు శాతం తగ్గింది అని తెలిపారు.

# దొంగలను ఎదురించిన తల్లీకూతుళ్లను

## సన్మానించిన నార్త్ జోన్ డీసీపీ

**హైదరాబాద్ :** బేగంపేట పైగా కాలనీలోని ఓ ఇంట్లోకి చొరబడ్డ ఇద్దరు దొంగలను తల్లీకూతుళ్లు ధైర్యంగా ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తల్లీకూతుళ్లను నార్త్



జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని శాలువాతో సత్కరించి, సన్మానించారు. దొంగలను ధైంర్యంగా ఎదుర్కొన్న తీరును డీసీపీ ప్ర శంసించారు.అసలేం జరిగి ందంటే.. ?నవం ్తన్ జైన్ అనే వ్యక్తి తన భార్య అమిత మేహాతో, కుమార్తెతో కలిసి పైగా కాలనీలో నివాసముంటున్నారు. గురువారం మధ్యాహ్నం 2 :15 గంటల సమయంలో నవరతన్ వచ్చారు.

## నీట్ రద్దు, మహిళలకు నెలకు రూ. 3000 నగదు : ఏఐఏడీఎంకే మేనిఫెస్టో విడుదల



**న్యూఢిల్లీ :**రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఏఐఏడీఎంకే మేనిఫెస్టోను తమిళనాడు మాజీ సీఎం కే. పళనిస్వామి శుక్రవారం విడుదల చేశారు. రాష్ట్రాల గవర్నర్ల నియామకంలో సీఎంలను సంప్రదించాలని కేంద్రాన్ని కోర తామని మేనిఫె స్టోలో ఏఐఏడీఎంకే పేర్కొంది.నీట్ పరీక్ష రద్దు చేస్తామని, కర్ణాటకకు చెందిన మేకేదాటు బహుళార్థ సాధక ప్రాజెక్టును ఆపేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తామని పార్టీ హామీ ఇచ్చింది. ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు రూ. 3000 నగదు అందచేస్తామని హామీ ఇచ్చింది. కావేరి-గుందర్-వైగై, గోదావరి-కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టులను పునరుద్ధరిస్తామని తెలిపింది.చెన్నైలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. భారత్‌లో శరణార్థులుగా నివసిస్తున్న శ్రీలంక తమిళులకు ద్వంద పౌరసత్వం కల్పిస్తామని వాగ్దానం చేసింది. కాగా తమిళనాడు సీఎం, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలోనూ దాదాపు ఇవే హామీలు గుప్పించారు.

## ఆశీర్వదించండి.. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతునవుతా : వినోద్ కుమార్



**కరీంనగర్ :** ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆపదలో అండగా ఉంటా. ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతునవుతా.. ప్రజలు ఒక్క సారి ఆలోచన చేసి తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ సతీష్, నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

తాను 2019లో ఎంపీగా ఓటమి చెందిన కూడా కరీంనగర్ లోనే నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని గుర్తు చేశారు. కానీ, బండి సంజయ్ ఎంపీ అయ్యాక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేడని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దమ్ము తనకు ఉందని చెప్పారు.కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే ట్రిబుల్ ఐటీతో పాటు పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్, జక్కుల నాగరాజు యాదవ్, సాయి, వెంకట్, శేఖర్ రావు, ఏనుగు తిరుపతి రెడ్డి, ఆనంద్, దూలం సంపత్, సూరి, అనిల్, సాయికృష్ణ తదితరులు.

## సుప్రీంకోర్టు చీవాట్లతో దిగొచ్చిన తమిళనాడు గవర్నర్.. మళ్లీ

### తమిళనాడు క్యాబినెట్‌లోకి పొన్ముడి

**న్యూఢిల్లీ :**సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టడంతో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి దిగొచ్చారు. తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడితో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేందుకు అంగీకరించారు. అక్రమాస్తుల కేసులో పొన్ముడికి గతంలో జైలుశిక్ష పడింది. దాంతో ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం రద్దయింది. హైకోర్టు విధించిన శిక్షను సవాల్ చేస్తూ పొన్ముడి సుప్రీంకోర్టును ఆశ్ర యించడంతో.. సర్వోన్నత న్యాయస్థానం పొన్ముడికి హైకోర్టు విధించిన శిక్షను నిలిపి వేస్తూ ఆదేశాలు ఇచ్చింది.దాంతో పొన్ముడి ఎమ్మె ల్యేగా కొనసాగుతారని తమిళనాడు స్పీకర్ ప్రకటించారు. ఆ వెంటనే సీఎం స్టాలిన్ పొన్ముడి పేరును మంత్రిగా సిఫారసు చేశారు. అయితే అందుకు గవర్నర్ నిరాకరించారు. దాంతో స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్టాలిన్ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు గవర్నర్ ఆర్ఎన్ రవికి చీవాట్లు పెట్టింది. తాము ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం సాయంత్రం లోపు పొన్ముడిని మంత్రిగా నియమించడంపై నిర్ణయం తీసుకోవాలని డెడ్‌లైన్ పెట్టింది.దాంతో గవర్నర్ ఆర్ఎన్ రవి దిగొచ్చారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు సమ్మతి తెలిపారు. కోర్టు తీర్పును ధిక్కరించాలనే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. గత పరిణామాల ఆధారంగానే తాను పొన్ముడితో మంత్రిగా ప్రమాణం చేయిం చలేదని వివరణ ఇచ్చారు. గవర్నర్ ఆర్ఎన్ రవి పొన్ముడితో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.



## పర్యాటకులతో ఉన్న సఫారీ వాహనాన్ని ఎత్తి పడేసిన ఏనుగు.. తర్వాత ఏం జరిగిందంటే?



**కేప్ టౌన్:** పర్యాటకులు ఉన్న సఫారీ వాహనాన్ని ఒక ఏనుగు పలుమార్లు ఎత్తి పడేసింది.దీంతో ఆ వాహనంలో ఉన్న వారు తమ ప్రాణాలపై ఆశలు వదులుకున్నారు. అయితే ఆ ఏనుగు పక్కకు వెళ్లడంతో వారు క్షేమంగా బయటపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దక్షిణాఫ్రికాలో ఈ సంఘటన జరిగింది. సోమవారం కొంత మంది పర్యాటకులు పిలానెస్‌బర్గ్ నేషనల్ పార్క్‌ను సందర్శించారు. సుమారు 22 మంది సఫారీ వాహనం ఎక్కి ఆ పార్క్‌లో తిరిగారు.కాగా, సఫారీ వాహనాన్ని భారీ ఏనుగు అడ్డుకున్నది. తన దంతాలతో ఆ వాహనాన్ని పలుమార్లు గాల్లోకి ఎత్తి పడేసింది. దీంతో సఫారీ వాహనంలో ఉన్న పర్యాటకులు భయాందోళన చెందారు. తమ ప్రాణాలపై ఆశలు వదులుకున్నారు. అయితే అదృష్టవశాత్తు ఆ వాహనం బోల్తా పడలేదు.మరోవైపు సఫారీ వాహనం డ్రైవర్ డోర్‌పై చేతితో కొట్టి శబ్దం చేశాడు. ఏనుగునుద్దేశించి దూరంగా వెళ్లాలని గట్టిగా అరిచాడు. దీంతో ఆ ఏనుగు పక్కకు వెళ్లింది. ఆ సమయంలో ఆ పార్క్‌లో ఉన్న ఒక వ్యక్తి తన మొబైల్ ఫోన్‌లో దీనిని రికార్డ్ చేశాడు.

## 29న దేశీయ మార్కెట్లోకి టెక్నో పోవా 6ప్రో 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



**న్యూఢిల్లీ :**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో భారత్ మార్కెట్లోకి ఈ నెల 29న తన టెక్నో6 ప్రో 5జీ ఫోన్ ఆవిష్కరించనున్నది. గత నెలలో బార్సిలోనాలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ)లో టెక్నో పోవా 6ప్రో 5జీ ఫోన్‌ను తొలుత రిలీజ్ చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ, 12 జీబీ ర్యామ్, 70 వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 108-మెగా పిక్సెల్స్ సెన్సర్ ప్రైమరీ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఈ ఫోన్ కామెట్ గ్రీన్, మీటరైట్ గ్రే రంగుల్లో లభిస్తుంది.టెక్నో పోవా6 ప్రో ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ హెచ్ఐఓఎస్ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 2160 హెర్ట్జ్ పీడబ్ల్యూఎం డిమ్మింగ్ తోపాటు 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీ౦ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 12జీబీ ర్యామ్‌తోపాటు 256 జీబీ స్టోరేజీ కెపాసిటీ ఉంటుంది. ర్యామ్ కెపాసిటీని వర్చువల్‌గా 24 జీబీ ర్యామ్ వరకూ పొడిగించొచ్చు.108-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ తోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32-మెగా పిక్సె ల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. డోల్బీ అట్మోస్ స్పాషియల్ సౌండ్, డైనమిక్ మినీ ఎల్ఈడీ లైటింగ్ ఆన్ రేర్ ప్యానెల్ ఉంటాయి. 70వాట్ల చార్జింగ్, 10వాట్ల రివర్స్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఇక గతేడాది ఆవిష్కరించిన టెక్నో పొ వా 5ప్రో 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.14,999 పలికింది.

## 5000ఎంఏహెచ్ బ్యాటరీతో లావా లాంచ్..ధర ఎంతంటే..!




**న్యూఢిల్లీ :**దేశీ మార్కెట్‌లో లావా న్యూ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. లావా %యా%2 పేరుతో నూతన స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. ఈ సెగ్మెంట్‌లో ఈ స్మార్ట్‌ఫోన్‌ను లావా ఫాస్టెస్ట్ ఫోన్‌గా చెబుతోంది. యూనిసోక్ ప్రాసెసర్, 50 ఎంపీ సెటప్, బాటమ్ ఫైరింగ్ స్పీకర్, టైప్ సీ యూఎస్‌బీ కేబుల్‌తో 18డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్, స్టాక్ అండ్రాయిడ్ 13, ఫేస్ అన్‌లాక్ వంటి ఫీచర్లతో ఈ స్మార్ట్‌ఫోన్ కస్టమర్ల ముందుకొచ్చింది.ఇక 5000ఎంఏహెచ్ బ్యాటరీ సామర్ధ్యంతో పాటు మెరుగైన ఫీచర్లు ఆకట్టుకుంటాయని లావా పేర్కొంది. తమ స్మార్ట్‌ఫోన్లు స్టైల్‌తో పాటు మెరుగైన పనితీరుతో ఉండాలని ముఖ్యంగా యువ కస్టమర్లు కోరుకుంటారని, అలాంటి వారి కోసం అత్యాధునిక ఫీచర్లతో తాము లావా %యా%2ను లాంచ్ చేశామని లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రోడక్ట్ హెడ్ సుమిత్ సింగ్ వెల్లడించారు.50 ఎంపీ డ్యూయల్ ఏఐ కెమెరా ఆధునిక కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఆల్ ఇన్ వన్ సొల్యూషన్‌గా ఆకట్టుకుంటుందని లావా ఫీచర్లను వెల్లడిస్తూ సింగ్ పేర్కొన్నారు. ఇక లావా ధర రూ. 8999 కాగా ప్రారంభ ఆఫర్ కింద రూ. 7999 నుంచి అందుబాటులో ఉంటుంది.

## స్టాక్స్‌కు ఫెడ్ కిక్కు.. భారీ లాభాల్లో దేశీయ మార్కెట్లు




**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈ ఏడాది వడ్డీరేట్లను మూడుసార్లు తగ్గించనుందన్న అంచనాలు.. మదుపరుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ క్రమంలోనే ఉదయం ఆరంభం నుంచీ సూచీలు పరుగులు పెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 539.50 పాయింట్లు లేదా 0.75 శాతం ఎగిసి 72,641.19 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 780.77 పాయింట్లు పెరిగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 172.85 పాయింట్లు లేదా 0.79 శాతం ఎగబాకి 22వేల స్థాయికి ఎగువన 22,011.95 వద్ద స్థిరపడింది. బుధవారం మార్కెట్లు లాభాల్లోనే ముగిసిన విషయం తెలిసిందే.రూ.6 లక్షల కోట్లు జూమ్..స్టాక్ మార్కెట్ల ర్యాలీతో ఈ ఒక్కరోజే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.5.72 లక్షల కోట్లు ఎగబాకింది. రూ.5,72,752.79 కోట్లు అందిపుచ్చుకుని రూ.3,79,85,669.12 కోట్లకు చేరింది.

## వచ్చే నెల 1 నుంచి కియా కార్లు మరింత ప్రియం



**న్యూఢిల్లీ :** వచ్చే నెల 1 నుంచి తమ వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు కియా ఇండియా గురువారం ప్రకటించింది. కమోడిటీ ఉత్పత్తుల ధరలు పెరగడం, సరఫరా వ్యవస్థలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి సెల్టోస్,
సోనెట్, కారెన్స్ వాహన ధరలను పెంచకతప్పడం లేదని కియా ఇండియా నేషనల్ సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ హర్దీప్ సింగ్ తెలిపారు.కమోడిటీ ఉత్పత్తుల ధరలు నిరాటంకంగా పెరుగుతుండటం, ఎక్స్చేంజ్ రేట్లలో హెచ్చుతగ్గుదలు, ఉత్పత్తి వ్యయం అధికమవడం వల్లనే కొనుగోలుదారులపై భారం మోపాల్సి వస్తున్నదని పేర్కొంది. ఇప్పటి వరకు సంస్థ 11 లక్షల వాహనాలను దేశీయంగా విక్రయించింది.

## తెలంగాణలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మరో ప్లాంట్




**బెంగళూరు :** ఎనర్జీ మేనేజ్‌మెంట్ అండ్ ఆటోమేషన్ దిగ్గజం ష్నైడర్ ఎలక్ట్రిక్..వచ్చే రెండేండ్లలో భారత్‌లో రూ.3,200 కోట్ల మేర పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించింది. దేశీయంగా తన ఉత్పత్తులను విక్రయించడంతోపాటు విదేశాలకు ఇక్కడి నుంచే ఎగుమతి చేసే ఆలోచనలోఉన్న సంస్థ భారత్‌ను తయారీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలను వేగవంతం చేసింది.

# భారత్‌లో ఏఐ భవితవ్యంపై నీలినీడలు

## : వెంటాడుతున్న నిధుల సమస్య

**న్యూఢిల్లీ :**భారత్‌లో ఏఐ భవితవ్యంపై నీలినీడలు పరచుకున్నాయని ఇక్కడ సొంత ఏఐ కంపెనీని ప్రారంభించాలని ప్రయత్నిస్తున్న గూగుల్ మాజీ ఉద్యోగి గౌరవ్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు టెక్ కంపెనీలు, టెక్ నిపుణులు, స్టార్టప్ గురువులు, వెంచర్ క్యాపిటలిస్టులు, పరిశ్రమ వ్యక్తులు భారత్‌లో ఏఐ విప్లవంలో భాగస్వాములయ్యేందుకు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో గౌరవ్ అగర్వాల్ వ్యాఖ్యలు కలకలం రేపాయి.గౌరవ్ భారత్‌లో సొంత ఏఐ కంపెనీ అనానస్ ల్యాబ్స్‌ను లాంఛ్ చేసేందుకు కసరత్తు సాగిస్తున్నారు. భారత్‌లో ఏఐ ప్రస్థానం ఏమంత సులభం కాదని గౌరవ్ ట్వీట్ సంకేతాలు పంపుతోంది. భారత్‌లో ఏఐ రీసెర్చి కంపెనీ ప్రారంభించేందుకు గూగుల్‌ను వీడిన ఏడు నెలలవుతోందని పలు కారణాలతో తన సాహసాన్ని కుదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. ఏఐ రేస్‌లో అమెరికా, చైనాను అందుకోవడానికి భారత్ ఎదుట భారీ సవాళ్లున్నాయని గౌరవ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ చెప్పుకొచ్చారు.ఓ దశలో భారత్‌లో ఏఐ భవిష్యత్ అంధకారమేనని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌లో ఏఐ కంపెనీని స్థాపించేందుకు గత ఏడాది ఆగస్ట్‌లో గూగుల్ నుంచి బయటకు వచ్చిన తర్వాత తనకు ఎదురైన అనుభవాలను గౌరవ్ వివరించారు. నిధుల సమస్యతో పాటు పలు అంశాలు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. మార్కెట్‌లో నిధులు పుష్కలంగా ఉన్నా ఓపెన్‌ఏఐ సహా ఇతర సిలికాన్ వ్యాలీ కంపెనీల తరహాలో డీప్ ఏఐ వర్క్ చేపట్టే కంపెనీల్లో పెట్టుబడి



పెట్టేందుకు ఏ ఒక్కరూ ఆసక్తి చూపడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికన్ కంపెనీలు సృష్టించిన ఎల్ఎల్ఎం (లార్జ్ లాంగ్వేజ్ మోడల్)పై ఓ లేబుల్ వేసే కంపెనీల్లోకి మాత్రం నిధుల ప్రవాహం వెల్లువెత్తుతోందని గౌరవ్ పెదవివిరిచారు.

# పసిడి.. పరుగో పరుగు బంగారం ధర ఒక్కసారిగా ఎగిసింది

**న్యూఢిల్లీ :** బంగారం ధర ఒక్కసారిగా ఎగిసింది. దీంతో గురువారం మరో సరికొత్త స్థాయికి చేరింది. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,130 ఎగబాకి ఆల్‌టైమ్ హైని తాకింది. మునుపెన్నడూ లేనివిధంగా రూ.67, 450 వద్ద నిలిచింది. హైదరాబాద్‌లోనూ రూ.1,090 పుంజుకొని రూ.67,420 వద్ద ఉన్నది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. ఈ ఏడాది వడ్డీరేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలంగా ఉన్న నేపథ్యంలో మదుపరులు తమ పెట్టుబడులను గోల్డ్‌వైపునకు మళ్లిస్తున్నారు. ఏవైనా ఒడుదొడుకుల నుంచి తమ ఇన్వెస్ట్‌మెంట్లకు రక్షణగా గోల్డ్‌నే ఎంచుకుంటున్నారు మరి. ఈ క్రమంలోనే రేట్లు ఇంతలా పెరిగాయని మార్కెట్ నిపుణులు తాజా ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు.గ్లోబల్ మార్కెట్‌లో..అంతర్జాతీయ మార్కెట్లలనూ పుత్తడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఔన్సు 2,202 డాలర్లు పలికింది. ఒక్కరోజే ఏకంగా 48 డాలర్లు పెరగడం విశేషం. అయితే భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలకుతోడు ఆయా



దేశాల సెంట్రల్ బ్యాంకులు గోల్డ్‌ను విపరీతంగా కొనేస్తుండటం కూడా ఇందుకు కారణమని ట్రేడర్లు అభిప్రాయపడుతున్నారు. భారతీయ మార్కెట్‌పైనా ఈ ప్రభావం ఉన్నదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రిసెర్చ్ అనలిస్ట్ దిలీప్ పామర్ అన్నారు.వెండి ధగధగలుబంగారంతోపాటు వెండి రేట్లూ ఎగిశాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,100 పెరిగి రూ.77,750ని చేరింది. హైదరాబాద్‌లోనైతే ఇది రూ.78, 500లుగా నమోదైంది. బుధవారంతో పోల్చితే రూ.1,500 ఎగిసింది. సాధారణ వినియోగదారులతోపాటు పరిశ్రమల నుంచీ పెరిగిన డిమాండే ఇందుకు కారణం అంటున్నారు. అటు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఔన్సు వెండి 25.51 డాలర్లకు చేరింది.ఫ్యూచర్‌లోనూ రికార్డులు..బంగారం ధరలు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ రికార్డులు సృష్టించాయి. ఏప్రిల్ డెలివరీకిగాను 10 గ్రాములు రూ.1,014 లేదా 1.54 శాతం పెరిగి రూ.66,764 పలికింది. ఈ మేరకు 12,067 లాట్లలో బిజినెస్ జరిగింది. స్పాట్ మార్కెట్‌లో రికార్డు ధరలు ప్రభావితం చేసినట్టు మార్కెట్ వర్గాలు చెప్తున్నాయి.
న్యూయార్క్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఔన్సు 2,228.60 డాలర్లుగా నమోదైంది. మరో వైపు వెండి ధరలూ ఫ్యూచర్ మార్కెట్‌లో పెరిగాయి. మే నెల డెలివరీకిగాను కిలో రూ.1,222 లేదా 1.62 శాతం ఎగిసి రూ.76,535 పలికింది. ఈ మేరకు 26,504 లాట్లలో లావా దేవీలు జరిగాయి.

# ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన డీఎంకే నేత పొన్ముడి..

**తమిళనాడు :**తమిళనాడుకు చెందిన డీఎంకే నేత పొన్ముడి ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణం చేశారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తూ వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టడంతో దిగొచ్చారు. శుక్రవారం సాయంత్రం ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కూడా హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో పొన్ముడికి గతంలో జైలుశిక్ష పడింది. దాంతో ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం రద్దయింది. తమిళనాడు హైకోర్టు మూడేళ్ల జైలుశిక్ష విధించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పొన్ముడి సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. సర్వోన్నత న్యాయస్థానం ఆయనకు హైకోర్టు విధించిన శిక్షను నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దాంతో పొన్ముడి ఎమ్మెల్యేగా కొనసాగుతారని తమిళనాడు స్పీకర్ ప్రకటించారు.ఆ వెంటనే సీఎం స్టాలిన్ పొన్ముడి పేరును మంత్రిగా సిఫారసు చేశారు. అయితే అందుకు గవర్నర్ నిరాకరించారు. దాంతో స్టాలిన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్టాలిన్ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. గవర్నర్ ఆర్ఎన్ రవికి గురువారం చీవాట్లు పెట్టింది. తాము ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం సాయంత్రం లోపు పొన్ముడిని మంత్రిగా నియమించడంపై నిర్ణయం తీసుకోవాలని డెడ్‌లైన్ పెట్టింది.దాంతో గవర్నర్ ఆర్ఎన్ రవి దిగొచ్చారు. పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు సమ్మతి తెలిపారు. కోర్టు తీర్పును ధిక్కరించాలనే ఉద్దేశం తనకు లేదని చెప్పారు. గత పరిణామాల ఆధారంగానే తాను పొన్ముడితో మంత్రిగా ప్రమాణం చేయించలేదని వివరణ ఇచ్చారు. గవర్నర్ ఆర్ఎన్ రవి పొన్ముడితో




మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయిస్తారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

# హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారుపై నీలినీడలు..

## రాజీనామా చేసి బీజేపీలో చేరిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు..!

**హిమాచల్‌ప్రదేశ్ :** హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నీలినీడలు కమ్ముతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటువేశారు. ప్రతిపక్ష బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు చేశారు. దాంతో హిమాచల్ స్పీకర్ ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు.ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలకుగాను 40 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 6 సీట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసింది.అందులో భాగంగానే ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కి 34 మందితో బొటాబొటీ మెజారిటీ మాత్రమే ఉన్నది. మరో ఎమ్మెల్యే చేజారినా హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారు కూలినట్టే. ఈ క్రమంలో ఆ రాష్ట్రంలో గెలిచిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలతో బీజేపీ రాజీనామాలు చేయించింది. త్వరలో వాళ్లు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు.ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు, ముగ్గురు ఎమ్మెల్యేల రాజీనామాతో ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 59కి తగ్గింది. ప్రభుత్వ ఏర్పాటుకు 30 మంది మద్దతు అవసరం. ప్రస్తుతం బీజేపీకి 25 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు ఆరు అసెంబ్లీ స్థానాలకు జరిగే ఉప ఎన్నికల్లో ఆరుగురు బీజేపీ అభ్యర్థులు గెలిస్తే.. సభలో వారి బలం 31కి చేరుతుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 33 మంది మద్దతు అవసరమవుతుంది.కాంగ్రెస్ నుంచి మరో నలుగురిని బీజేపీ తనవైపు



తిప్పుకుంటే బీజేపీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ స్పీకర్ గతంలోలాగే వారిపైన కూడా అనర్హత వేటు వేసినా కాంగ్రెస్ బలం 30కి పడిపోతుంది. అప్పుడు 31 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుంది.

# చెన్నై కంచుకోటలో తొలిపోరు.. ఆర్సీబీ బోణీ కొట్టేనా..?

మండుటెండల్లో క్రీడా వినోదాన్ని పంచే ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. పదిహేడో సీజన్ టైటిల్ కోసం పది జట్లు కొదమ సింహాల్లా తలపడేందుకు కాచుకొని ఉన్నాయి. తొలి పోరుకు మరికొన్ని గంటలే ఉన్నందున విజేతగా నిలిచేది ఎవరు? అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్లు చెపాక్ స్టేడియంలో అమీతుమీ తేల్చుకోనున్నాయి. తమ కంచుకోట అయిన చెపాక్‌లో బోణీ కొట్టాలని రుతురాజ్ గైక్వాడ్ బృందం భావిస్తోంది.మరోవైపు ఈ మైదానంలో చెత్త రికార్డును చెరిపేయాలని ఆర్సీబీ పట్టుదలతో ఉంది. అవును.. చెపాక్‌లో బెంగళూరుకు చెత్త రికార్డు ఉంది. ఇప్పటివరకూ ఆ మైదానంలో చెన్నైపై బెంగళూరు ఒక్కటంటే ఒక్క మ్యాచ్ గెలిచిందంతే. అది కూడా 2008 ఎడిషన్‌లో. రాహుల్ ద్రవిడ్ 47 రన్స్ బాదగా.. అనిల్ కుంబ్లే 3 వికెట్లతో విజృంభించాడు.దాంతో 127 పరుగుల ఛేదనలో ఆర్సీబీ 112 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత చెపాక్‌లో ఇరుజట్ల మధ్య ఏడు మ్యాచ్‌లు జరిగాయి. ఆ ఏడింటా విజయబావుటా ఎగురవేసిన సీఎస్కే సొంతగడ్డపై తమకు తిరుగులేదని చాటుకుంది. ఐపీఎల్ 2019 ఎడిషన్ తొలి పోరులోనూ ఆర్సీబీ, సీఎస్కేలు చెపాక్‌లో ఢీకొన్నాయి. ఆ మ్యాచ్‌లో చెన్నై స్పిన్నర్లు హర్భజన్ సింగ్, ఇమ్రాన్ తాహిర్, జడేజాలు ఆర్సీబీని తిప్పేశారు.అనంతరం స్వల్ప ఛేదనలో ఎల్లో జట్టు 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఇక 2023లో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో డెవాన్ కాన్వే సూపర్ ఇన్నింగ్స్‌తో ఆర్సీబీ ఓటమిపాలైంది. అయితే.. గత రికార్డులు చెన్నై ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తున్నా.. బెంగళూరును తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు.ఎందుకంటే.. 16వ సీజన్‌లో చెలరేగిన విరాట్ కోహ్లీ, డూప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌లకు ఈసారి విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ తోడయ్యాడు. దాంతో, చెన్నై బౌలర్లకు చెపాక్‌లో కష్టాల్లు తప్పకపోవచ్చు. మరోవైపు సీఎస్కే కొత్త కెప్టెన్ సారథ్యంలో ఆడనుంది. ఆసియా గేమ్స్‌లో టీమిండియా ఏ జట్టుకు గోల్డ్ మెడల్ అందించిన రుతురాజ్ గైక్వాడ్ సారథిగా తన ముద్ర వేస్తాడా? లేదా? చూడాలి. ఆరంభ వేడుకల అనంతరం రాత్రి 8:00 గంటలకు ఇరుజట్ల మధ్య తొలి ఫైట్ జరుగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచేది ఎవరు? రికార్డులు బ్రేక్ చేసేది ఎవరు? అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది.



# ఐపీఎల్ జాతరకు వేళాయే..

## టోర్నీ చరిత్రలో తొలి రికార్డు వీళ్లదే

క్రికెట్ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న పెద్ద పండుగకు మరికొన్ని గంటల్లో తెరలేవనుంది. మండువేసవిలో16 ఏండ్లుగా వినోదం పంచుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరో సీజన్ ఆరంభం కానుంది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య రాత్రి 8:00 గంటలకు తొలి ఫైట్ జరుగనుంది. అయితే.. ఐపీఎల్ వస్తుందనగానే ఈ టోర్నీ చరిత్రలో రికార్డులు తిరగరాసినవాళ్ల పేర్లను గుర్తు చేసుకుంటారంతా. ఈ మెగా టోర్నీలో బ్యాటుతో విధ్వంసం సృష్టించి, బంతితో నిప్పులు చెలరేగిన ఖిలాడీలకు కొదవేలేదుపొట్టి క్రికెట్ రాకతో ఆట స్వరూపమే మారిపోయింది. దాంతో, టీ20లీగ్స్ భవితవ్యాన్ని ముందే ఊహించిన బీసీసీఐ 2008లో ఐపీఎల్‌ను తీసుకొచ్చింది. 10 ఫ్రాంచైజీలు తలపడిన ఆ సీజన్‌లో షేన్ వార్న్ సారథ్యంలోని రాజస్థాన్ రాయల్స్ చాంపియన్‌గా అవతరించింది. ఈ మెగా టోర్నీలో తొలి బంతి వేసింది ఎవరో తెలుసా..?



ప్రవీణ్ కుమార్.ప్రవీణ్ కుమార్‌తొలి బంతి వేసింది..కోల్‌కతా నైట్ రైడర్స్‌తో చిన్నస్వామి స్టేడి యంలో జరిగిన ఆరంభ పోరులో ఆర్సీబీ పేసర్ ప్రవీణ్ మొదటి బంతి విసిరాడు. స్ట్రయికింగ్‌లో ఉన్న సౌరభ్ గంగూలీ ఐపీఎల్‌లో తొలి బంతిని ఎదుర్కొన్న బ్యాటర్‌గా రికార్డుకెక్కాడు. కేకేఆర్ హిట్టర్ బ్రెండన్ మెక్‌కల్లమ్ ఈ టోర్నీ చరిత్రలో తొలి సిక్సర్ బాదాడు. ఆర్సీబీ పేసర్ జహీర్ ఖాన్ తొలి వికెట్ పడగొట్టాడు. ఆ మ్యాచ్‌లో బెంగళూరును ఉతికారేసిన మెక్‌కల్లమ్ మొదటి సెంచరీ నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో 140 పరుగుల తేడాతో గెలుపొందిన కోల్‌కతా ఐపీఎల్‌లో తొలి విజయం సాధిం చింది. సొహైల్ తన్వీర్, షేన్ వార్న్ఆరెంజ్ క్యాప్ అతడిదేటోర్నీ ఆరంభ సీజన్‌లో కింగ్స్ లెవన్ పంజాబ్‌కు ఆడిన షాన్ మార్ష్ 'ఆరెంజ్ క్యాప్' విజేతగా నిలిచాడు. ఈ చిచ్చరపిడుగు11 మ్యాచుల్లో 616 పరుగులు సాధించాడు.

రాజస్థాన్ రాయల్స్ స్పీడ్‌స్టర్ సొహైల్ తన్వీర్ అత్యధిక వికెట్ల(11 మ్యాచుల్లో 22)తో 'పర్పుల్ క్యాప్' అందుకున్నాడు. శ్రీవాత్స్ గోస్వామి 'ఫస్ట్ ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డును ఎగరేసుకుపోయాడు. ఇక 2023 సీజన్‌లో ఐపీఎల్‌లో 'ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ నియమం ద్వారా మైదానంలో దిగిన తొలి ఆట గాడిగా చెన్నై యువ పేసర్ తుషార్ దేశ్‌పాండే రికార్డు సృష్టించాడు.

# ధూం ధాం ధమాకా..

# నేటి నుంచి ఐపీఎల్-17వ సీజన్

సరిగ్గా 16 ఏండ్ల క్రితం పురుడు పోసుకున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) క్రికెట్ గతిని మార్చింది. అప్పటి వరకు ఒక లెక్క..అప్పటి నుంచి మరో లెక్క అన్న తీరుగా క్రికెట్‌కు కొత్త నిర్వచనమైంది. సీజన్ సీజన్‌కు నయా హంగులతో ఈ లీగ్ అభిమానులను అలరిస్తున్నది. మండు వేసవిలో సాయంకాలం పూట సరదాగా ఫ్యామిలీ అంతా ఒక్క దగ్గర కూడి వీక్షించే సమయం ఆసన్నమైంది. చిన్నా, పెద్ద అన్న వయో బేధం లేకుండా క్రికెట్ మజాను ఆస్వాదించేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారు. మరింకెందుకు ఆలస్యం మరికొన్ని గంటల్లో ఫోర్లు, సిక్సర్ల జడివానతో మొదలయ్యే ఐపీఎల్ ధూం ధాం ధమాకాలో మనం తడిసి ముద్దవుదాం పదండి!!గత సీజన్లకు భిన్నంగా ఈసారి అభిమానులను ఆటతో పాటు స్టార్ ప్లేయర్ల భావోద్వేగాలు కట్టిపడేయనున్నాయి. మిన్ను విరిగి మీదపడ్డా తన పని తాను చేసుకుపోయే ధోనీ మరోమారు ఫ్యాన్స్‌కు షాకిచ్చాడు. కెప్టెన్సీ నుంచి తప్పుకుంటూ రుతురాజ్‌కు చెన్నై పగ్గాలు అప్పజెప్పాడు. తన కెప్టెన్సీ చరిష్మాతో ఏకంగా ఐదు సార్లు చెన్నైను ఐపీఎల్ విజేతగా నిలిపిన ధోనీ కెరీర్ ఆఖర్లో ఎలాంటి మెరుపులు మెరిపిస్తాడో చూడాలి. ఇక 16 ఏండ్లుగా ఐపీఎల్ ట్రోఫీ కోసం చకోరా పక్షిలా వేచి చూస్తున్న విరాట్ కోహ్లీ ఈసారైనా ఆర్‌సీబీని విజేతగా చూడాలని పట్టుదలతో ఉన్నాడు. ఓవైపు ఆర్‌సీబీ అమ్మాయిలు టైటిల్ గెలువగా, ఇప్పుడు అబ్బాయిల వంతు వచ్చింది. మరీ 'ఈ సాలా కప్ నమ్‌దే' అన్న ఆర్‌సీబీ స్లోగన్ 17వ సీజన్‌లోనైనా ఫలిస్తుందా అన్నది కాలమే నిర్ణయిం చనుంది. న్యూఢిల్లీ: ఐపీఎల్ హంగామాకు అంతా సిద్ధమైంది. మండు వేసవి వేళ అభిమానులకు క్రికెట్ మజాను అందించేందుకు లీగ్ అన్ని హంగులతో ముస్తాబైంది. వివిధ దేశాల క్రికెటర్ల మేళవింపుతో కూడిన పది జట్లు టైటిల్ కోసం నువ్వానేనా అన్నట్లు పోటీపడనున్నాయి. ఇన్ని రోజుల ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించిన క్రికెటర్లు ఇప్పుడు ప్రత్యర్థులుగా కయ్యానికి కాలు దువ్వనున్నారు. చెన్నై చిదంబరం స్టేడియం వేదికగా డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్




చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య శుక్రవారం జరుగనున్న పోరుతో ఐపీఎల్-17వ సీజన్‌కు అట్టహాసంగా తెరలేవనుంది. దక్షిణాది జట్ల మధ్య పోరు అభిమానులను ఫుల్ టికెట్ మజాను అందించనుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న చెన్నై రికార్డు స్థాయిలో ఆరోసారి టైటిల్‌ను ఒడిసిపట్టుకోవాలని చూస్తుంటే..ఈ సారైనా కప్‌ను కైవసం చేసుకోవాలన్న కసితో ఆర్‌సీబీ కనిపిస్తున్నది. మరి ఇరు జట్ల మధ్య పోరులో ఎవరిది పైచేయి అవుతుందో చూడాలి.ముంబై, చెన్నై ఆరోసారి:ఐపీఎల్‌లో అప్రతిహత విజయాలతో ఇప్పటికే ఐదుసార్లు టైటిల్ దక్కించుకున్న చెన్నై సూపర్‌కింగ్స్, ముంబై ఇండియన్స్ రికార్డు స్థాయిలో ఆరోసారి టైటిల్‌పై కన్నేశాయి. లీగ్‌లో మిగతా జట్లతో పోలిస్తే అన్ని విభాగాల్లో పటిష్ఠంగా కనిపిస్తున్న ముంబై, చెన్నై నిలకడకు పెట్టింది పేరు. అయితే ఐదుసార్లు లీగ్ విజేతగా నిలిపిన ధోనీ, రోహిత్‌శర్మ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడం ఒక రకంగా ప్రతికూలమైనా.. ఆ ఘన వారసత్వాన్ని రుతురాజ్, హార్దిక్ ఎలా కొనసాగిస్తారనేదే ఆసక్తికరం .కేకేఆర్ తీన్మార్ కొట్టేనా?కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) తీన్మార్ కొట్టేందుకు తహతహలాడుతున్నది. రెండు సార్లు టైటిల్ గెలిచిన కోల్‌కతా ముచ్చటగా మూడోసారి కప్‌ను సొంతం చేసుకునేందుకు పావులు కదుపుతున్నది. రెండు సార్లు లీగ్ విజేతగా నిలిపిన గంభీర్ మెంటార్‌గా రావడం కోల్‌కతాకు వెయ్యి ఏనుగుల బలం. వేలంలో రికార్డు ధరకు దక్కించుకున్న మిచెల్ స్టార్క్ ఏ మేరకు మెరుపులు మెరిపిస్తాడో చూడాలి.ప్లీజ్ ఒక్క చాన్స్!ఐపీఎల్ ట్రోఫీని ఒక్కసారైనా నెగ్గాలని బెంగళూరు, ఢిల్లీ, పంజాబ్, లక్నో కండ్లల్లో వత్తులు వేసుకుని చూస్తున్నాయి. లీగ్ మొదలయ్యి 16 ఏండ్లుగా గడిచినా.

## టాస్‌కి ముందే గుడ్‌న్యూస్.. డెత్ ఓవర్ స్పెషలిస్ట్ వచ్చేస్తున్నాడు



ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభానికి ముందే డిఫెండింగ్ చాంపియన్‌కు గుడ్‌న్యూస్. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ పేసర్ మథీశ పథిరన ఫిట్‌నెస్ సాధించాడు. తొడకండరాల గాయంతో ఐపీఎల్‌కు దూరమవుతాడనుకున్న ఈ జూనియర్ మలింగ.. ఐపీఎల్ 17 సీజన్‌లో భాగం కానున్నాడు. పథిరన ఐపీఎల్ ఎంట్రీ విషయాన్ని అతడి మేనేజర్ అమిలా కలుగలాగే శుక్రవారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టాడు.'పథిరణ ఎక్కడ? అనే ప్రశ్నకు సమాధానమిదే. అతడు ఫిట్‌గా ఉన్నాడు. బుల్లెట్ లాంటి బంతులు సంధించేందుకు రెడీ అవుతున్నాడు. సిద్ధంగా ఉండండి. ఎట్టకేలకు లెజెండ్‌తో కలిశాను' అని కలుగలగ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. అయితే.. శ్రీలంక క్రికెట్ పథిరనకు ఎప్పుడు ఇస్తుంది? అనేది తెలియాల్సి ఉంది. దాంతో, రుతురాజ్ గైక్వాడ్ సేన తొలి రెండు లేదా మూడు మ్యాచ్‌లకు ఈ స్పీడ్‌స్టర్ దూరమయ్యే అవకాశముంది.నిరుడు చెన్నై టైటిల్ గెలవడంలో పథిరన కీలక పాత్ర పోషించాడు. డెత్ ఓవర్లలో తన పదునైన యార్కర్లతో ప్రత్యర్థి బ్యాటర్లను హడలెత్తించాడు. కెప్టెన్ ధోనీ నమ్మకాన్ని నిలబెడుతూ 12 మ్యాచుల్లో 19 వికెట్లు తీసి అదరహో అనిపించాడు. దాంతో, 17వ సీజన్‌లోనూ పథిరన సీఎస్కే తురుపుముక్క అయ్యే చాన్స్ లేకపోలేదు. 17వ సీజన్ ఆరంభ పోరు చెపాక్ స్టేడియంలో జరుగనుంది. శుక్రవారం రాత్రి 8:00 గంటలకు రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో సీఎస్కే తలపడనుంది.

## 'హండ్రెడ్'లో భారత్ నుంచి ఇద్దరే..



**లండన్ :** యూకే వేదికగా జరుగబోయే 'హండ్రెడ్ లీగ్'లో భారత్ నుంచి ఇద్దరు మహిళా క్రికెటర్లకు మాత్రమే అవకాశం దక్కింది. స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్‌లు తాజాగా విడుదల చేసిన డ్రాఫ్ట్‌లో చోటు దక్కించుకున్నారు.
రాబోయే సీజన్‌లో మంధాన గతంలోఆడిన సౌ థర్న్ బ్రేవ్‌కే ఆడనుండగా రిచా.. బర్మింగ్‌హామ్ ఫోనెక్స్ తరపున బరిలోకి దిగనుంది. ఈ లీగ్‌లో ఆడేందుకు హర్మన్‌ప్రీత్, దీప్తిశర్మ, శ్రేయాంక వంటి స్టార్ ప్లేయర్లు పేర్లు నమోదుచేసుకున్నా చాన్స్ లభించలేదు.

## బీసీసీఐ సెలెక్టర్ రేసులో నిఖిల్, మిథున్

**న్యూఢిల్లీ:** బీసీసీఐ త్వరలో భర్తీ చేయనున్న సెలెక్టర్ల రేసులో మాజీ క్రికెటర్లు నిఖిల్ చోప్రా, మిథున్ మన్హాస్‌తో పాటు ఇది వరకే జూనియర్ సెలక్టర్‌గా ఉన్న కృష్ణ మోహన్ పోటీలో ఉన్నారు. వెస్ట్‌జోన్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సలీల్ అంకోలా త్వర లోనే ఆ పదవి నుంచి వైదొలగనున్న నేపథ్యంలో బీసీసీఐ జనవరిలోనే ఈ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానించింది.ప్రస్తుతం చీఫ్ సెలెక్టర్‌గా ఉన్న అజిత్ అగార్కర్ సైతం వెస్ట్‌జోన్ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో అంకోలా తప్పుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. కొత్తగా నియమితుడయ్యే సెలెక్టర్ నార్త్‌జోన్ (చేతన్ శర్మ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది)కు రిప్రజెంట్ చేయనున్నాడు.


## చెన్నై కెప్టెన్సీకి ధోనీ వీడ్కోలు..

### రుతురాజ్ గైక్వాడ్‌కు పగ్గాలు



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ దిగ్గజ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ మళ్లీ మాయ చేశాడు. తన కెరీర్ ఆసాంతం ఎవరికీ అంతుపట్టని నిర్ణయాలు తీసుకున్న ధోనీ మరోమారు అందరి అంచనాలు తలక్రిందులు చేస్తూ అనూహ్యంగా కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆది (2008) నుంచీ సారథిగా ఉన్న మహేంద్రుడు.. 2024 ఎడిషన్‌కు ఒక్కరోజు ముందు ఆ బాధ్యతలను యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశాడు. 42 ఏండ్ల ధోనీకి ఈ సీజనే చివరిదని (?) ఊహాగానాలు వినిపిస్తున్న వేళ.. అతడు కెప్టెన్సీ పగ్గాలను గైక్వాడ్‌కు అందించాడు. ఐపీఎల్ -17 ఆరంభానికి ముందు నిర్వహించిన కెప్టెన్స్ మీట్‌లో ధోనీకి బదులుగా గైక్వాడ్ ప్రత్యక్షమవడంతో ఆశ్చర్యపోవడం అభిమానుల వంతైంది.ఆది నుంచీ అంతే..సారథ్య మార్పుతో పాటు రిటైర్మెంట్ విషయంలో ధోనీ నిర్ణయాలు ఎవరికీ ఓ పట్టాన అర్థం కావు. 2014లో మహేంద్రుడు.. కోహ్లీకి టెస్టు సారథ్య పగ్గాలు అప్పజెప్పి అందర్నీ విస్మయానికి గురిచేశాడు. 2019 వన్డే వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌తో సెమీస్‌లో ఓడాక మళ్లీ ఏడాది వరకూ అంతర్జాతీయ మ్యాచ్ ఆడని ధోనీ.. 2020 ఆగస్టు 15న రిటైర్మెంట్ ప్రకటించాడు. 2022 ఐపీఎల్ సీజన్‌కు రెండ్రోజుల ముందు కెప్టెన్‌గా తప్పుకుని రవీంద్ర జడేజాకు ఆ బాధ్యతలు కట్టబెట్టాడు. కానీ ఆ సీజన్‌లో జడేజా 8 మ్యాచ్‌లకు మాత్రమే సారథిగా ఉండి ఒత్తిడి తట్టుకోకపోవడంతో తిరిగి ధోనీనే కెప్టెన్‌గా వ్యవహరించాడు.కెప్టెన్‌గా ధోనీ..2008 నుంచి చెన్నైకి సారథిగా ఉంటూ తమిళనాట కుటుంబసభ్యుడిగా మారిన 'తలా'.. ఐపీఎల్‌తో పాటు చాంపియన్స్ లీగ్‌లో కలిపి సీఎస్కేకు 235 (చెన్నై ఆడిన 249 మ్యాచ్‌లలో) మ్యాచ్‌లలో నాయకుడిగా ఉన్నాడు. 2016, 2017 సీజన్లలో రైజింగ్ పూణె సూపర్ జెయింట్స్‌ను నడిపించాడు. ధోనీ సారథ్యంలో చెన్నై ఐపీఎల్‌లో ఏకంగా పదిసార్లు ఫైనల్ చేరగా ఐదు సార్లు (2010, 2011, 2018, 2021, 2023) విజేతగా నిలిచింది.

## భారత పతాకధారిగా శరత్ కమల్



**న్యూఢిల్లీ:** ఈ ఏడాది జూలై-ఆగస్టులో జరుగనున్న ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌లో భారత పతాకధారిగా టేబుల్ టెన్నిస్ దిగ్గజం ఆచంట శరత్‌కమల్ వ్యవహరించనున్నాడు.లండన్(2012) ఒలింపిక్స్ కాంస్య విజేత, దిగ్గజ బాక్సర్ మేరీకోమ్..చెఫ్ డీ మిషన్‌గాఎంపికైంది.ఈ మేరకు భారత ఒలింపిక్ సంఘం (ఐవోఏ) గురువారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. మేరీకోమ్‌కు అసిస్టెంట్‌గా శివ కేశవన్ డిప్యూటీ చెఫ్ డి మిషన్‌గా ఎంపికవగా గగన్ నారంగ్.. భారత షూటింగ్ టీమ్‌కు ఉండనున్నాడు.

# సినిమా రివ్యూ.. పొట్టచెక్కలు చేసే 'ఓం భీమ్ బుష్'



రాజరాజచోర, సామజవరగమన సినిమాలతో కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు యువహీరో శ్రీవిష్ణు. ఆయన నటించిన హారర్ కామెడీ థ్రిల్లర్ 'ఓం భీమ్ బుష్'. ఈ శుక్రవారం విడుదలైంది. నిజానికి సినిమా ఆద్యంతం కామెడీ పండించటానికి శ్రీవిష్ణు ఒక్కడుంటే చాలు. కానీ ఈ సినిమాలో శ్రీవిష్ణుతోపాటు ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కూడా తోడయ్యారు. దాంతో సినిమా అంచనాలు ఆకాశాన్ని తాకాయి. మరి ఆ అంచనాలకు తగ్గట్టు సినిమా ఉందా? నవ్వించడంలో దర్శకుడు శ్రీహర్ష సక్సెస్ అయ్యాడా? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే ముందు కథలోకెళ్లాలి.కథ గురించి క్రిష్(శ్రీవిష్ణు), వినయ్ గుమ్మడి(ప్రియదర్శి), మ్యాడీ రేలంగి(రాహుల్ రామకృష్ణ) లెగసీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థులు. వీరి అల్లరి భరించలేక, బలవంతంగా వీరిని పాస్ చేయించి మరీ యూనివర్సిటీ నుంచి బయటకి గెంటుతాడు ఆ కళాశాల ప్రొఫెసర్ (శ్రీకాంత్ అయ్యంగార్). షెల్టర్ పోవడంతో ముగ్గురూ భైరవపురం చేరుకుంటారు. ఆ ఊరులో ఎ టు జెడ్ సర్వీసెస్ అనే దుకాణం తెరుస్తారు. తమకు తెలిసిన విద్యలను ఉపయోగించి, అందరినీ తెలివిగా మోసం చేస్తూ డబ్బు సంపాదిస్తుంటారు. అయితే, వీళ్లు ముగ్గురూ చేస్తున్న మోసం ఆ ఊరు జనానికి తెలిసిపోతుంది. దాంతో ఆ ఊరి పెద్ద ఈ ముగ్గురికి ఓ పరీక్ష పెడతాడు. ఆ ఊళ్లో ఉన్న సంపంగిమహల్‌లో బంగారు నిధి ఉంటుంది. ఆ నిధిని తీసుకొస్తే మీరు మోసగాళ్లు కాదని నమ్ముతాం అంటారు. అసలు విషయం ఏంటంటే.. ఆ మహల్లో దెయ్యం ఉంటుంది. దానిపేరు సంపంగి. ఈ విషయం తెలిసి కూడా ఆ మహల్లోకి అడుగుపెడతారు హీరోలు ముగ్గురూ. మరి వారి మహల్లోకెళ్లిన ముగ్గురుకీ ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? ఆ మహల్లోని సంపగి దెయ్యం కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ..కథా విశ్లేషణ'లాజిక్కుల్లేవు.. ఓన్లీ మ్యాజిక్కే' అని ముందే దర్శకుడు చెప్పేశాడు కాబట్టి, లాజిక్కులు వెతక్కూడదు. నవ్వించడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకొని తీసిన సినిమా ఇది. దానికి తగ్గట్టే కథ, కథనం రాసుకున్నాడు. డైలాగులు కూడా. శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ సినిమా ఆద్యంతం పగలబడి నవ్వించారు. వారి నుంచి వచ్చే చిన్న చిన్న డైలాగులు ప్రేక్షకుల పొట్టచెక్కలు చేస్తాయి. నిజానికి నవ్వించడం కష్టమైన ప్రక్రియ. అందుకు తగ్గట్టుగా డైలాగులు రాసుకోవడం ఇంకా కష్టమైన ప్రక్రియ. ఈ విషయంలో దర్శకుడ్ని అభినందించకుండా ఉండలేం. ఇలాంటి స్క్రిప్ట్ రాయడం తేలికైన విషయం మాత్రం కాదు. సినిమా నిడివి రెండు గంటల 10 నిమిషాలు మాత్రేమే. దానిలో చివరి పావుగంట మినహా.. సినిమా అంతా సరదాగా సాగిపోయింది. చివరి పది నిమిషాలు మాత్రం చాలా ఇబ్బంది అనిపించింది. ఎంత లాజిక్కులతో పని లేకపోతే మాత్రం.. ఫిక్షన్‌కి కూడా అందని విషయాలు తెరపై జరుగుతుంటే చూసే ప్రేక్షకులకు ఇబ్బంది అనిపిస్తుంది. అదే జరిగింది.

నటీనటుల నటనశ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ.. ముగ్గురూ నాన్‌స్టాప్‌గా నవ్వించారు. ఓ విధంగా సినిమా మొత్తాన్ని ఈ ముగ్గురే భుజాలపై మోశారనాలి. ఇక పాత్ర నిడివి తక్కువే అయినా శ్రీకాంత్ అయ్యంగార్ కూడా చాలా బాగా చేశాడు. మిగతా పాత్రధారులకు అంత ఇంపార్టెంట్ లేదు. అయితే ఆ దెయ్యం పాత్ర పోషించిన కుర్రాడెవరోకానీ.. చా లా బాగా చేశాడు. అతను బేసిగ్గా క్లాసికల్ డాన్సర్ కావడం చేత, అద్భుతంగా నటించాడు, నర్తించాడు.టెక్నికల్‌గాఈ సిని మా విషయంలో ముందు మాట్లాడుకోవాల్సింది దర్శకుడి గు రించి. గత చిత్రాలకు భిన్నమైన కథను రాసుకొని, దాన్ని చక్క గా తీశాడు కూడా. ఏ ఉద్దేశంతో ఈ సినిమా చేశాడో అది నెరవేరిందనే చెప్పాలి. నవ్వించడం కోసమే ఈ సినిమా. అను కున్నట్టే నవ్వించాడు. ఆ విషయంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. డైలాగులు నిజంగా సూపర్. చిన్న చిన్న డైలాగులతో పకపకా నవ్వించాడు దర్శకుడు శ్రీహర్ష. సన్నీ ఎం.ఆర్ పాటలు వినడానికీ, చూడ్డానికీ కూడా బాగున్నాయి. నేపథ్య సంగీతం అయితే నెక్ట్స్ లెవల్. కెమెరా టింట్ కూడా కొత్తగా ఉంది.



## 'దేవర' నుంచి క్రేజీ ఫొటో పంచుకున్న మూవీ యూనిట్.. ఎన్టీఆర్ లుక్ అదిరిందిగా..



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'దేవర' ఈ సిని మాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 అక్టోబర్ 10న విడుదల కానుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి దేవర టీమ్ కొత్త ఫొటోను పంచుకుంది.దేవర సినిమా షూటింగ్ విరామ సమయంలో దిగిన ఫొటోను దేవర టీమ్ ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇక ఈ ఫొటోలో ఎన్టీఆర్ నడుముపై చేతులో వేసుకొని ఠీవీగా కనిపిస్తుండగా.. అతడితో పాటు డైరెక్టర్ కొరటాల శివ, కొరియోగ్రాఫర్ రాజు సుందరం కనిపిస్తున్నారు. ఇక దేవర టీమ్ ప్రస్తుతం గోవాలో ఉన్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఒక పాట చిత్రీకరణలో భాగంగా టీమ్ అక్కడికి వెళ్లినట్లు సమాచారం.మరోవైపు ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ లాంచ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు ఈ సందర్భంగా ఆరోజే మూవీ నుంచి ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రకాష్‌రాజ్, శ్రీకాంత్, టామ్ షైన్ చాకో, నరైన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# శరవేగంగా నాగ చైతన్య 'తండేల్' షూటింగ్.. వర్కింగ్ స్టిల్స్ షేర్ చేసిన మేకర్స్

టాలీవుడ్ హీరో అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ . మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ఎసెన్స్ ఆఫ్ తండేల్ అంటూ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి వర్కింగ్ స్టిల్స్ ను



చిత్రయూనిట్ నెటిజన్లతో పంచుకుంది.. నాగ చైతన్య, సాయి పల్లవితో పాటు దర్శకుడు చందూ మొండేటి, నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు ఈ వర్కింగ్ స్టిల్స్‌లో కనిపించారు. ఈ ఫొటోలలో సినిమాలో తీయబోయే సీన్స్ గురించి చందు మొండేటి నాగ చైతన్యతో పాటు అల్లు అరవింద్ కు వివరించే సెటప్ కనిపిస్తోంది. మరోవైపు సాయి పల్లవి ఒక పాపను ఎత్తుకోవడం చూడవచ్చు. కాగా దీనికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.ఇక ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల చేయడానికి తెలుస్తుంది.

# 'దేవర' మూవీలో ఎన్టీఆర్ భార్యగా నటిస్తున్న : శ్రుతి మరాటే



'ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తరువాత టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. దీంతో ఈ మూవీని దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నారు. అయితే ఈ సినిమాలో జాన్వీకపూర్ కాకుండా మరో కొత్త కథనాయిక నటిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వచ్చాయి.అయితే ఈ వార్తలపై శ్రుతి మరాటే తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఓ మరాఠీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇంటర్వ్యూ ఇచ్చిన శ్రుతిని యాంకర్ అడుగుతూ.. మీరు తెలుగు సినిమా చేస్తున్నట్లు తెలిసింది. దాని గురించి మాతో పంచుకోగలరా.. లేదా సీక్రెట్‌గా ఉంచుతారా అని అడిగింది. దీనికి శ్రుతి సమాధానమిస్తూ.. ఇప్పటికే సోషల్ మీడియాలో తెలిసిపోయింది. నేను దేవర సినిమాలో నటిస్తున్నానని. ఈ చిత్రంలో నేను దేవర భార్యగా నటించబోతున్నా.. దీని కోసం చాలా ఆతృతగా ఎదురుచుస్తున్నా. ఈ చిత్రం అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుందంటూ వెల్లడించింది.ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# అప్పుడే ఓటీటీలోకి వరుణ్ తేజ్ ఆపరేషన్ వాలెంటైన్




టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ నటించిన చిత్రం ఆపరేషన్ వాలెంటైన్ . వార్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (భారత వైమానిక దళం)కు డెడికేట్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 2న గ్రాండ్‌గా విడుదలైంది. కాగా ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోంది.కేవలం 20 రోజుల్లోనే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి డిజిటల్ డెబ్యూ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలోనే దక్షిణాది ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలైన తర్వాత 56 రోజులకు డిజిటల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈ చిత్రంలో నవ్‌దీప్, రుహానీ శర్మ, పరేశ్ పహుజ, శతఫ్ ఫిగర్, సంపత్, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఏరియల్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందో చూడాలి. ఆపరేషన్ వాలెంటైన్ లో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటించగా.. మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో తెలుగు, హిందీ బై లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీని యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రఫర్, వీఎఫ్ఎక్స్ స్పెషలిస్ట్ శక్తి ప్రతాప్ సింగ్ హడ డైరెక్ట్ చేశాడు.

ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్-రెనాయ్‌సెన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని తెరకెక్కిస్తున్నారు. వరుణ్ తేజ్ ప్రస్తుతం పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ మట్కా కూడా చేస్తున్నాడు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com